క్లుప్తంగా

'ఆదర్శ'లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: ఆదర్శ పాఠశాలల్లో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారుగూడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 6వ తరగతి నూతన అడ్మిషన్లతో పాటు 7, 8, 9, 10వ తరగతులలో ఖాళీగా ఉన్న వాటి భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 15 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ముగ్గుల పోటీలు

ఆదిలాబాద్‌రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంఘ భవనంలో నిర్వహించిన పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా అధ్యక్షురాలు ముగ్గులను పరిశీలించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ జిట్ట రమేష్, తాలుకా సంఘం అధ్యక్షుడు బొమ్మకంటి రమేష్, ప్రధాన కార్యదర్శి చిలుక విలాస్, సత్యనారాయణ, ఊశన్న, మోర కిష్టన్న, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్లే పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఊళ్లకు వెళ్లేవారు విలువైన బంగారు ఆభరణాలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను గమనించాలని పక్కింటి వారికి చెప్పాలి. ఎవరైనా అనుమానస్పదంగా తిరిగితే 100కు డయల్ చేయాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న భోజారెడ్డి

బజార్‌హత్నూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో అడ్వకేట్ రాథోడ్ విశ్వజిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, వైస్ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, టీఆర్ఎస్ కన్వీనర్లు కానిందే రాజారాం, నాగయ్య, తోట వెంకటరమణ, మొట్టే కిరణ్, సర్పంచ్‌లు పరచ లావణ్య సాయన్న, విద్యాసాగర్, భీంరావ్, సోమ రాంరెడ్డి పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఈశ్వరీబాయి

సిరికొండ: లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి అన్నారు. మండలంలో ముత్యంపేట్ గ్రామంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జాన్స్ జన్మదినం సందర్భంగా 50 పేద కుటుంబలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రమాకాంత్, డైరెక్టర్ అన్వర్ అజానీ, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు విశ్వాస్, ప్రకాష్, కరీం, సర్పంచ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆర్‌యూపీపీ- టీఎస్ క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీ కె. నర్సింలు, జిల్లా అధ్యక్షుడు పొచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి సోమ శ్యాంసుందర్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జావిద్ అలీ పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రికి విన్నపం

బజార్‌హత్నూర్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డిస్టెన్స్ డిగ్రీ, పీజీ చేసిన తెలంగాణ విద్యార్థుల సర్టిఫికెట్లు చెల్లుబాటు అయ్యేలా అనుమతి ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని స్వేరోస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కాంబ్లే విజయ్ విన్నవించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడలో టీఎస్ యూటీఎఫ్ 5వ మహాసభలో పాల్గొన్న మంత్రిని కలిసి వివరించారు.

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

తాంసి: యవత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని తాంసి(కె)లో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

తీరనున్న అద్దె కష్టాలు..

- ప్రారంభానికి సిద్ధమైన కస్తూరిబా గాంధీ పాఠశాల భవనం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



కస్తూరిబా గాంధీ పాఠశాల భవనం

సిరికొండ: ఇరుకు గదులు.. అద్దె భవనాలు బయట కాలు పెట్టాలంటేనే భయం. ఇలా అష్టాకష్టాలు పడుతూ.. తమ చదువులను నెట్టుకొస్తున్న సిరికొండ కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థుల కష్టాలు ఇక తీరనున్నాయి. త్వరలో అద్దె భవనం నుంచి సొంత భవనానికి మారనుంది.

అరకొర వసతులు..

గతంలో మండలానికి కస్తూరిబా పాఠశాల మంజూరైంది. దీంతో మండలంలో పాఠశాల నిర్వాహణకు అన్ని సౌకర్యాలతో కూడిన భవనం దొరకకపోవడంతో పక్క మండలం అయిన ఇచ్చోడలో అద్దె భవనంలో ప్రారంభించారు. అయితే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సరైనా సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. పాఠశాల్లో మొత్తం 200 విద్యార్థులు చదువుకుంటున్నారు. సరైన సౌకర్యాలు లేక, ఇరుకు గదులు ఉండడంతో చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రారంభానికి నూతన భవనం సిద్ధం..

రాష్ట్ర ప్రభుత్వం కస్తూరిబా గాంధీ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేసింది. 2018లో రూ. 2కోట్లు 70 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టడంతో ఇప్పటి వరకు పనులు నత్తనడకన సాగాయి. ఈఏడాది పనులు పూర్తవడంతో ప్రారంభానికి సిద్ధమైంది. దీంతో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థుల కష్టాలు తీరనున్నాయి. అలాగే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది.

త్వరలోనే ప్రారంభం



మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాల భవనం పూర్తయింది. కాంట్రాక్టర్ అప్పగించిన వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాం. నూతన భవనంలోనికి ఇచ్చోడలోని పాఠశాలను మార్చి ప్రారంభిస్తాం.

– ఉదయ్‌రావు, ఇన్‌చార్జి ఎంఈవో, సిరికొండ

సంతోషంగా ఉంది

మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాల నిర్మాణం ఇటీవల పూర్తయింది. ప్రారంభానికి సిద్ధమవడంతో చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులు, సిబ్బంది అద్దె భవనంలో చాలా ఇబ్బంది పడ్డారు.

– సంధ్యారాణి, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్స్‌పాల్

ఆహ్లాదం కోసమే పార్కుల అభివృద్ధి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: పట్టణ ప్రజలకు ఆహ్లాదం అందించాలనే ఉద్దేశంతోనే పట్టణ ప్రగతి కింద పలు వార్డుల్లోని పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని 45వ వార్డు భుక్తాపూర్‌లో పట్టణప్రగతి నిధులు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన శివాలయం పార్కును శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన పరికరాలు, పచ్చదనాన్ని పరిశీలించారు. చిన్నారులతో కలిసి కాసేపు సరదాగా గడిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వార్డు కౌన్సిలర్ బండారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పలువురి చేరిక

ఆదిలాబాద్‌టౌన్: సీఎం కేసీఆర్‌పై విశ్వాసంతోనే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పద్మశాలి సంఘం సభ్యులతో పాటు ఇందిరమ్మ కాలనీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఆత్మ చైర్మన్ జిట్టా రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మాల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జోగు రామన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూమన్న, బాబన్న, నల్ల రాజేశ్వర్, దేవిదాస్, ప్రభాకర్, మేకల మల్లన్న పాల్గొన్నారు.

బీసీలకు పెద్దపీట..

ఆదిలాబాద్‌రూరల్: సీఎం కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్‌లో రూ. 10 లక్షలతో నిర్మించిన కురుమ సంఘ నూతన భవనాన్ని ప్రారంభించారు. చట్టసభలలో సైతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. బీసీ సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పోతన్న, కౌన్సి లర్ భరత్, ధర్మపాల్, రాంకుమార్, కేమ శ్రీకాంత్, కురుమ శ్రీనివాస్, మమత పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

తాంసి: సరైన తాగునీరు లేక కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న గోవింద్‌పూర్ గ్రామంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రత్నపురం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోవింద్‌పూర్ గ్రామాన్ని నాయకులతో కలిసి సందర్శించారు. ప్రస్తుతం గ్రామస్తులు తాగుతున్న నీటిని, వ్యాధుల వివరాలు, కిడ్నీ బాధితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 40 కుటుంబాలు ఉంటే సరైన తాగునీరు లేక 20 కుటుంబాలు గ్రామాన్ని వదిలి వెళ్లడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు మెస్రం మీనా, గ్రామస్తులు వినోద్, స్వామి, భారత్ పాల్గొన్నారు.

సన్మానం

కైలాస్‌నగర్: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ఎస్. అశోక్, ఎ.నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్, చంద్ర శేఖర్‌లను బీసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కొరెడ్డి పార్థసారథి, కన్వీనర్ చిక్కాల దత్తు, జగదీశ్వర్, జి.ప్రమోద్ కుమార్, నర్సాగౌడ్, పిల్లి కిషన్, ప్రతాప్, సత్యనారాయణ, నవీన్ యాదవ్, జక్కుల శ్రీనివాస్, జగదీష్ పాల్గొన్నారు.

నార్నూర్: మండలంలోని కొత్తపల్లి–హెచ్ జాతీయ బంజారా దీక్ష భూమి వద్ద దీక్ష గురువు శ్రీసంత్ సద్గురు ప్రేంసింగ్ మహరాజ్‌ను శుక్రవారం బంజారా రచయిత వేదిక గౌరవ అధ్యక్షుడు, కవన కోకిల జాదవ్ బంకట్‌లాల్, డాక్టర్ జాదవ్ ఇందల్‌సింగ్‌లు సన్మానించారు.

సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడి

గుడిహత్నూర్: సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. మండంలోని సీతాగొంది రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు వివిధ పంటల సాగుపై అవగాహన కల్పించారు. యాసంగి పంటల సాగుకు తీసుకోవాల్సిన పద్ధతులు, సస్యరక్షణ చర్యలను వివరించారు. తెగుళ్లు సోకితే తప్పనిసరిగా సంబంధిత వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం రైతువేదికల్లో సంబంధిత అధికారులు రైతు సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. అనంతరం రైతు గంగారాం చేనులో శనగ, గోధుమ, వైజాపూర్ రైతుకు చెందిన ఆయిల్ పామ్ పంట క్షేత్రాలను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. అలాగే మండలంలోని తోషం, మన్నూర్, గుడిహత్నూర్, కొల్హారీలో ఆయా ఏఈవోలు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఏఈవోలు శ్రీధర్, రేవతి, వంశీకృష్ణ, సాయి ప్రణీత్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

అసౌకర్యాల 'వినోదం'



పనిచేయని ఏసీలు

వినోదం కోసం సినిమాలకు వెళ్తున్న ప్రేక్షకులకు అసౌకర్యాలు స్వాగతం పలుకుతున్నాయి. వందలు పెట్టి టికెట్ కొంటున్నా.. థియేటర్ యజమాన్యాలు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. కుర్చీలు వంగి ఉండడం, ఏసీలు పని చేయకపోవడం, థియేటర్‌లో చెత్తాచెదారం, అధ్వానంగా మూత్రశాలలు ఉండడంతో ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి, ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్



కుర్చీల మధ్య కూల్‌డ్రింక్ గ్లాసులు

అటెన్షన్ ప్లీజ్.. పనులు పూర్తి చేయండి



జైనథ్: మండల కేంద్రంలోని కేజీబీవీలో రూ. 1.35 కోట్లతో నిర్మించిన 'కాలేజ్ బ్లాక్' ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 2018లో కస్తూరిబాలో ఇంటర్‌ను ప్రవేశపెట్టడంతో అప్పటి నుంచి విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. 2019లో కాలేజ్‌బ్లాక్ పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు పనులు పూర్తయినా.. పాఠశాలకు అప్పగించ లేదు.

– సంబంధిత అధికారి: అశోక్ కుమార్, ఈఈ, ఫోన్: 97047 01511

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న క్షమా దేశ్‌పాండే

తాంసి: చట్టాలపై ప్రతిఒకరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే సూచించారు. శుక్రవారం భీంపూర్ మండల కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం అమలవుతున్న చట్టాలు, న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే ప్రతిఒకరికీ సమన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. పిల్లలను పనిలో పెట్టుకోవడం, బాల్య వివాహాలు వంటివి చేస్తే తమను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ ప్యానెల్ సభ్యుడు భద్రేశ్వర్‌రావు, సర్పంచ్ లింబాజీ, తహసీల్దార్ మహేంద్రనాథ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో రవీందర్, న్యాయవాది గంగన్న పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని శ్రీ భూగోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు శివదత్తగిరి మహరాజ్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 17 వరకు ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు దేవత్వాహనము, బలిహరణం, హారతి, చివరి రోజు లక్ష్మీ, పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, గ్రామపెద్దలు సుగుణాకర్ రెడ్డి, మార్శెట్టి అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణలో భాగస్వాములు కావాలి



అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు

సిరికొండ: అడవుల సంరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గిరయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించే వారసంతలో అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాలు, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈఏడాది నుంచి తునికాకు సేకరణ కవ్వాల్ టైగర్ జోన్ రిజర్వ్ ఫారెస్టు ఏరియాలో నిషేధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు సందీప్, మహేష్, బేస్ క్యాంప్ వాచర్లు దేవ్‌రావు, యశ్వంత్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తాం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుంటే మార్చి 1నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. గత 40 ఏళ్లుగా పనిచేసినా.. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యో గ భద్రత కల్పించడం లేదన్నారు. దీంతో అంగన్‌వాడీలు తీవ్రంగా నష్టపోతున్నారనమనారు. అంగన్‌వాడీ వర్కర్ పేరును టీచర్‌గా మార్చిన సీఎం కేసీఆర్ ఇతర అలవెన్స్‌లు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటమ్మ, రత్నమాల, సుభద్ర, సునీత, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఇంద్రవెల్లి: ఈనెల 18 నుంచి మే 17 వరకు నిర్వహించే రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులకు అవగాహన కల్పించారు. కంటి వెలుగుపై ముందుగా ప్రజలకుఅవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, కంటివెలుగు ఇన్‌చార్జి డాక్టర్ కమలాకర్, ఎంపీడీవో పుష్పలత, ఇన్‌చార్జి ఎంపీవో మహేష్‌కుమార్, సామాజిక ఆరోగ్య అధికారి అశోక్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ గేడం బలిరాం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నార్నూర్: ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెచ్ఈ రవీందర్ అన్నారు. శుక్రవారం ఝరి ప్రాథమి ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో కంటివెలగు కార్యక్రమంపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు డప్పు చాటింపు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కంటివెలుగు ఏర్పాట్ల పరిశీలన

కైలాస్‌నగర్: ఈనెల 18వ నుంచి ప్రారంభం కానున్న కంటివెలుగు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శైలజ అన్నారు. పట్టణంలోని తిర్పెల్లి కాలనీలో గల సేవాదాస్ విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించనున్న వైద్య శిబిరం నిర్వహణ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షల కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. పట్టణ పరిధిలో శిబిరాల నిర్వహణకు 6 టీంలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి



సుహాసిని రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్పల్‌ధరిలో బ్రహ్మనిష్ఠ సద్గురు శ్రీబాజీరావు బాబా సప్తాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భక్తిమార్గంలో పయణించాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వదువ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899